


చిట్టిబాబు సుందరిని ఒట్టి' ప్రేమిస్తున్నాడు. గట్టిగా ప్రేమిస్తున్నాడు. గాఢంగా ప్రేమిస్తున్నాడు ఎన్నాళ్ళబట్టో ప్రేమించేస్తున్నాడు ఇక వుండబట్టలేక ఒకనాడు మంచి ముహూర్తం చూసుకుని తన ప్రేమనంతా కాగితం మీద ఒలకబోశాడు

సుందరి చిట్టిబాబు కంటే పన్నియర్ సీనియర్. చదువులో మాత్రమే

ఒకనాడు సుందరితో మాటా మాటా కలిపి, ఆ అమ్మాయి దగ్గర తెలుగు పద్య పుస్తకము తీసుకున్నాడు చిట్టిబాబు ఆమె పాపం, బుద్ధిగానే ఇచ్చింది. మనవాడే కొస్త బుద్ధి తక్కువై అందులో ఆ ప్రేమ లేఖ పెట్టి మర్నాడు తిరిగి సిన్సియర్‌గా ఇచ్చేశాడు

ఆ అమ్మాయి చిట్టిబాబు ఇచ్చిన పుస్తకాన్నందుకుని, అప్పటికే బెల్ ఐపోయిందనే హడావిడిలో క్లాసులోకిపోయింది

కాని అప్పటికే కుర్ర తెలుగు లెక్చరర్ కర్ర కుర్చీలో కూర్చున్నాడు సుందరిని చూస్తున్నే సన్నగా నవ్వుతూ లోపలికి రమ్మన్నాడు తను ఆ రోజు పుస్తకం తీసుకురానందున స్టూడెంట్స్‌నే బుక్ అడిగాడు. అప్పుడే తన బెంచీ వరుసలోకి రాబోతున్న సుందరి వెనక్కి తిరిగి మాష్టారికి తన చేతిలోని పుస్తకాన్నందించింది

విరాట పర్వంలోని ద్వితీయాశ్వాసములో కీచకుడు ద్రౌపదిని ఉద్యానవనంలో కలుసుకుని తన మోహాన్నంతా వెళ్లబోసుకుంటున్న ఘట్టం చెబుతున్నాడు కీచకుడు అనుభవించిన విరహాన్ని చక్కగా వివరించి చెపుతూ పేజీ తిప్పిన మేష్టారు టక్కున ఆగిపోయాడు ఒక చిన్న లేత గులాబీ రంగు స్లిప్‌మీద "నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను వెంటనే దీనికి మీ సమాధానం కోరుతున్నాను!" అని రాసి వుంది

చెబులున్న పాఠాన్ని ఆపేసి ఉక్కిరి బిక్కిరయ్యాడు ఆ కుర్ర లెక్చరర్ అంతలోకి బెల్ కావడంతో తేరుకుని ఎవరూ చూడకుండా మెల్లిగా ఆ చీటిని తీసి తన దగ్గరున్న బెర్నార్డ్‌షా బుక్‌లోకి దోపేసి తిరిగి నవ్వుతూ బుక్ ఇచ్చేశాడు అలా బుక్ ఇచ్చేప్పుడు ఆ అమ్మాయి వేళ్ళను తాకేందుకు అతను చేసిన ప్రయత్నం వ్యర్థమైంది

స్టాఫ్ రూంలోకి రాగానే ఇంగ్లీష్

టి గౌరీశంకర్

మేడమ్ ఎదురై "హల్లో, మూర్తిగారు మీరు పుస్తకం తెస్తామన్నారు తెచ్చారా!" అని అడగ్గానే కుర్ర లెక్చరర్ ఊహల్లోంచి జారిపడి వెంటనే చేతిలోవున్న బెర్నార్డ్‌షా పుస్తకాన్ని తీసి "ఇదుగో" అంటూ ఆమె చేతిలో పెట్టేశాడు ఆమె అక్కణ్నుంచి కదిలి రీడింగ్ రూంలోకెళ్ళి కూర్చుని యథాలాపంగా పుస్తకాన్ని తిరగేస్తు చటుక్కున ఆగిపోయింద చీటీ చూసి అగ్గి అయిపోయింది వెంటనే లేచి యమ స్పీడ్‌గా ప్రిన్సిపాల్ రూంలో కెళ్ళింది అక్కడ ఇంకా ఎవరో కొంత మంది కొత్తవాళ్లు ఉండటం మూలంగా వివరంగా చెప్పలేక, అలా అని వెనక్కి తిరిగి రాలేక ఆ పుస్తకం మాత్రం అతని కందిస్తు "ఇది చూడండీ!" అని ఇవతలి కొచ్చేసింది ఆ తరువాత వెళ్ళి చెప్పటం కుదరలేదు ఇంతలో కాలేజీ వదిలేశారు

ప్రిన్సిపాల్‌గారు పుస్తకం లోపలి చీటిని చూసి ముసిముసిగా నవ్వుకున్నారు ఈ ఆడవాళ్ళు ఏదొచ్చినా పట్టలేరు ఇన్నాళ్ళ బట్టి దెబ్బచేసి ఇప్పుడు మనసు పుట్టగానే అందరూ ఉండగానే పరుగెత్తుకొచ్చేసింది, అని మనసులో అనుకుంటు ఆ లెటర్‌ను గట్టిగా ముద్దు పెట్టుకున్నాడు

ఉల్లాసంగా ఇంటికి వచ్చి, హుషారుగా ఈల వేసుకుంటు బుక్ టేబిల్ మీద విసిరేసి బాత్‌రూంలో కెళ్ళాడు అలా పుస్తకం బల్లమీద వేయటంతో అందులోని కాగితం కొద్దిగా పైకొచ్చి కొస కనిపిస్తోంది మహిళా మండలి మీటింగ్‌కు బయలుదేరిన ప్రిన్సిపాల్‌గారి సతీమణి ఏదో చెప్పాలనుకుని భర్త గదిలోకొచ్చింది అలా కొట్టొచ్చినట్లు కనిపిస్తోన్న లేత గులాబీ రంగు కాగితం చివర్న పుస్తకంలో చూసి వుండబట్టలేక తీసి చదివింది పళ్లు పటపటలాడిస్తు యుద్ధానికి సన్నద్ధమౌతుండగా, మహిళా మండలి నుంచి ఫోన్ వచ్చింది దాంతో ఇదేదో రాత్రికి తేల్చుకోవచ్చుననుకుని ఆ చీటీని వ్యానిటీ బ్యాగ్‌లో పడేసుకుని, సొంత కారు (డొక్కుది) రిపేరులో వున్న కర్మానికి టాక్సీలో బయలుదేరింది

సభ బాగానే జరిగింది బాగా పొద్దుపోయింది ఫ్రెండ్స్ కొంతమంది తమ కార్లలో లిఫ్ట్ ఇస్తామన్నా బెట్టుపోయి వద్దంటూ టాక్సీకోసం చూడసాగింది ప్రిన్సిపాల్‌గారి సతీమణి టాక్సీ దొరకలా కనీసం ఆటో కూడ దొరక లేదు చివరకు అటు ఇటు చూసి ఎవరు గమనించటం లేదని నిశ్చయం చేసుకుని ఒక రిక్షాను పిలిచి ఎక్కేసింది

ఇంటికి వచ్చే దారిలో ఒక కాలువ వంతెన వుంది అక్కడ ఎప్పుడూ నిర్మానుష్యంగా వుంటుంది అమావాస్య కావటం మూలాన ఇంకచెప్పనక్కర్లేదు అనుకున్నంత జరిగింది ఎవడో ఒక రౌడీ అటకాయించాడు రిక్షావాడు ముసలాడు కాబట్టి కళ్ళప్పగించి చూట్టం మినహా ఏం చేయలేకపోయాడు ప్రిన్సిపాల్‌గారి సతీమణిగారు నోరు తెరిచేశారు దొంగ ఒంటిమీది నగలన్నీ ఒలిచి ఇమ్మన్నాడు కాని అంతలో అట్నుంచి ఏదో సైకిల్ రావటంతో వాడు బెదిరిపోయి అందించే చాలనుకుని ఆమె వ్యానిటీ బ్యాగ్ లాక్కుని చెట్లలోకి దూరిపోయాడు పోతేపోనీ వెధవ బ్యాగ్ ఆ సైకిలబ్బాయి ఎవరోగాని దేవుడిలా వచ్చాడు

అనుకుని తేలిగ్గా ఊపిరి పీల్చింది రిక్షావాడిక రివ్వున ముందుకు దూసుకుపోయాడు

దొంగ వ్యానిటీ బ్యాగ్ అంతా వెదికి చూశాడు. ఏమీలేదు. ఒక తెల్లటి చేతిరుమాలు చిన్న చీటీతప్ప ఒళ్ళుమండింది పక్క కాలువలోకి విసిరికొట్టాడు

తెల్లవారి కాలువ ఒడ్డున బట్టలుతికే చాకలి రత్తాలుకుఆ వ్యానిటీబాగ్ దొరికింది

తిన్నగా అది తీసుకొచ్చి కైలాసంగారి కిచ్చింది కైలాసంగారింట్లో మైల బట్టలుతుకుతుంది అది ఒక్క కైలాసంగారింట్లో ఏమిటి ఆ పేటంతా అదే కాంట్రాక్టు తీసుకుంది కైలాసంగారి కూతురు చదువుకున్న పిల్ల. పెళ్ళి కెదిగి వుంది అలాంటివారి కిలాంటి బ్యాగ్‌లు, షోకులుగాని తనలాంటిదాని కెందుకు. పైగా, దానికి ఎంతో కొంత డబ్బిస్తారు అని అది ఆశపడింది కైలాసంగారు మత్తెక్కించే రత్తి అవయవ ఒంపుసొంపులను చూపులతోనే నిమురుతూ బ్యాగ్ అందుకున్నాడు అది అలా ఒంటరిగా చిక్కినప్పుడు బట్ట లేసే నెపంతో దాన్ని తడిమి తడిమి చూస్తు లొట్టలేయటం అతనెప్పట్నుంచో చేస్తున్న పని కాని ఇంకా అక్కడే వున్నాడు ఏ మాత్రం ముందుకు సాగలేదు అదే అతని దిగులు ఇవ్వాళ వ్యానిటీబ్యాగ్ పుణ్యమా అని దాని లోపలి చీటీని తీసి చదివాడు అబ్బా! రత్తి ఎన్నాళ్ళకు తన్ని కనికరించింది' మెలికలు తిరిగిపోయాడు కాని ఇది రత్తి తనకు రాసిందా' దానికి చదువురాదే' అన్న ఆలోచన రాకపోలేదా నరునికి ఆ దానిదేముందిలే! అది ఎంతోమంది చదువొచ్చిన వాళ్ళ ఇళ్ళల్లో తిరుగుతూ వుంటుంది ఎవర్నో పట్టుకుని రాయించి వుంటుంది పైగా ఆడవాళ్ళు నోరు విప్పి చెప్పరు ఇలా ఉత్తరాలద్వారా తెలియజేస్తారు అతని కప్పుడు రుక్మిణి, దమయంతి, శకుంతల వగైరాలాంటి పురాణ స్త్రీలు వరుసగా గుర్తుకొచ్చారు. మీసాన్ని దువ్వుకుంటూ 'రత్తీ' నీకు స్వర్గాన్నే చూపిస్తా'అని అనుకుంటుండగా కూతురు రాజీ వచ్చింది బట్టల పద్దు రాస్తు. రాస్తు తండ్రి చేతిలో నల్లగా, మిలమిల మెరుస్తున్న బ్యాగ్‌ని చూసి చటుక్కున లాక్కొని సంతోషంతో కళ్ళింత చేసుకుని చూడసాగింది ఇంకా నయం దాని లోని చీటీ తీసి అంతకుముందే లాల్చీ జేబులో వేసుకున్నారు కైలాసంగారు రాజీ ఆ బ్యాగ్ తనకోసమే రత్తి తెచ్చిందని తెలుసుకుని కృతజ్ఞతగా ఓ చెంబుడు కాఫీ పోసి ఇచ్చింది రత్తాలుకు ఆ పిల్ల రత్తాలు కాఫీ తాగి తృప్తిగా త్రేన్చి వెళ్ళిపోయింది అది వెళ్ళినవైపే చూస్తూ ఎలా? ఎప్పుడు? ఎక్కడ? అని ఆలోచించసాగాడు కైలాసం'

ఆ రాత్రంతా కైలాసానికి నిద్రపట్టలేదు ఆయన కొడుక్కి నిద్ర పట్టలేదు తెల్లారితే కొత్త సినిమా మార్నింగ్‌షోతో రిలీజవుతోంది వెళ్ళేందుకు డబ్బు లేదు వీళ్ళు నిద్రపోలేదు కదాని తెల్లవారటం ఆగిపోదుగా! దాని పని అది చేసింది వీడి పని వీడు చేశాడు తండ్రి చూడకుండా మెల్లిగా వెళ్ళి లాల్చీ జేబులో చేయిపెట్టి డబ్బులకై వెదికాడు డబ్బులు దొరకలేదు. కాని ఒక లేత గులాబీ రంగు కాగితం దొరికింది తీసి చూశాడు ఆశ్చర్యం' అది క్రితం రోజు తాను సుందరికి వ్రాసిన ప్రేమలేఖ!

***